జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
శుక్రవారం 15 ఆగస్టు 2025 పేజీలు : 10


# పాలిటెక్నిక్ రైల్వే అండర్ బ్రిడ్జ్‌లో నిలిచిన నీటిని తక్షణం తొలగించాలి



బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాలిటెక్నిక్ కళాశాల వెళ్ళే రైల్వే అండర్ బ్రిడ్జ్‌లో నీటిమట్టం చేరడం, సైడ్ వాల్స్ కూలడం తో ప్రజల రాకపోకలు అంతరాయం కలిగింది. మున్సిపల్, రైల్వే శాఖ లు నీటిని తొలగించే చర్యలు చేపట్టాయి. గురువారం సంఘటన స్థలాన్ని స్వయంగా కలెక్టర్ సందర్శించారు. సంఘటన స్థలం లో మున్సిపల్, రైల్వే అధికారులతో మాట్లాడారు. నిలిచిన నీటిని మోటార్ల సహాయంతో తొలగించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

# వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్.పి.



జిల్లాలో బుధవారం రాత్రి కురిసిన వర్షం కారణంగా ప్రభావితమైన వరద ప్రభావిత ప్రాంతాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి. డి.జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ గురువారం పరిశీలించారు. భారీ వర్షం కారణంగా మినీ ట్యాంక్ బండ్ అలుగు పారి జడ్చర్ల ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్డు పైకి వరద నీరు వచ్చిన ప్రాంతాన్ని, భూత్పూర్ మండలం శేరిపల్లి వద్ద నేషనల్ హైవే పై కోమటి కుంట చెరువు వర్షం నీటికి అలుగు పారి రోడ్డుపైకి ప్రవహించిన ప్రాంతాలను సందర్శించారు. అక్కడ అధికారులతో పరిస్థితిని సమీక్షించి వరద నీరు తొలగించి ట్రాపిక్ కు అంతరాయం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవే, మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

# వరద ప్రవాహంలో చిక్కుకున్న గొర్రెలు, కాపరులు



సహాయక చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి.

గొర్రెలను, కాపరులను కాపాడిన రెస్క్యూ సిబ్బంది.





# వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలి

**ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక సీనియర్ అధికారులు**

**సెలవుల్లో ఉన్న అధికారుల, సిబ్బంది వెనక్కు**

**భారీ వర్షాలు, సహాయక చర్యలపై కలెక్టర్లు, ఎస్పీలతో రెవెన్యూ, విపత్తుల నిర్వహణాశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్**



**మెదక్ (ప్రజాజ్యోతి) 14 ఆగస్టు :** రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలుఉంటాయ ని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమై న ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలనిరాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ. గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి గురువారం నాడు సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో మంత్రివర్యులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీ లో మెదక్ కలెక్టరెట్ లోని వీసీ హాల్ నుండి జిల్లా ఎస్పీ డీ . వి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు గడచిన 24 గంటల్లో 10 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, తెలుసుకు న్నారు. రాబోయే 24 గంటల్లో రెడ్ అలెర్ట్‌గా ఉన్న మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్లనుఅప్రమత్తం చేశారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లనుఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షంనీరు నిల్వకుండా తగిన జాగ్ర త్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించా రు. అంటువ్యాధులు ప్రబల కుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యంగా హైదరాబాద్ నగరంతో పాటు జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. జిల్లాలో వర్షాలు వరదల వల్ల ప్రజలుకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా వివరించారు. ఈ వీసీ లో సంబంధిత శాఖల వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రహరీ గోడ నిర్మాణం. డబ్బులను దుర్వినియోగం కాకుండా నిరోధించాలని విజ్ఞప్తి



.బ్యాంక్ మేనేజర్, డి.సి.సి.బి. మెదక్, బ్రాంచ్ వినతి పత్రం

**కల్హే ర్ 14. ఆగస్టు ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ – క్రిష్ణాపూర్ పి.ఎ.సి.యస్. ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ప్రహరి గోడ నిర్మాణాన్ని వెంటనే నిలుపుదల చేయించి సొసైటీ డబ్బులను దుర్వినియోగం కాకుండా కాపాడుట గురించి.. –పై విషయమును పురస్కరించుకొని తమరితో మనవి చేయునది సొసైటీ సభ్యులము, మా సొసైటీకి సంబందించిన ఖాళీ స్థలమునకు ఆనుకొని ప్రభుత్వ గౌటాన్ స్థలము కలదు. ఇట్టి ఖాళీ స్థలములో గ్రామస్థులు, యూత్ సభ్యులు వివిధ కార్యక్రమాలు నిర్వహించుకుంటారు. ఈ స్థలం గ్రామస్థులకు పలు రకాలుగా ఉపయోగంలో ఉన్నది. కానీ ప్రస్తుతము ఇట్టి స్థలములో సి.ఎ.సి.యస్. క్రిష్ణాపూర్ ఆధ్వర్యంలో భారి ఎత్తున ప్రహరిగోడ నిర్మాణము చేయదలచినారు. దీని వలన సొసైటీలో అత్యవసరాల వినియోగం కొరకు నిల్వ ఉన్న డబ్బులు అధిక మొత్తంలో ఖర్చు అవుతాయి మరియు ప్రహరి గోడ నిర్మాణం వలన అటు సొసైటీకి కాని, ఇటు గ్రామ ప్రజలకు గాని ఎలాంటి ప్రయోజనం లేదు. ప్రస్తుతం ఉన్న సభ్యులు కొందరు సొసైటీలో నిల్వ ఉన్న షేర్ అమౌంట్ మరియు కమీషన్ అమౌంట్ మొత్తాన్ని ఎదోవిధంగా ఖర్చుచేసి నిల్వ ఉన్న డబ్బులు ఖాళీ చెయ్యాలని చూస్తున్నారు. ఇలా చేయడం వలన సొసైటీ క్లిష్ట పరిస్థితులలో ఉన్నప్పుడు ఇబ్బందులు నిర్మించే ప్రహరిగోడ విషయంలో పూర్తి విచారణ జరిపించి అక్కరలేని ప్రహరిగోడ నిర్మాణము చెయ్యకుండా నిలుపుదల చేయించి సొసైటీ డబ్బులను కాపాడగలరని తమరితో మనవి చేయుచున్నాము.

## రైతులకు యూరియాను అవసరం మేరకు సరఫరా చేస్తున్నాము

**మండల వ్యవసాయ అధికారిని అఖిలారెడ్డి**



**నర్వ ఆగస్టు14( ప్రజా జ్యోతి )** మండలంలోని ఆ గ్రామాల రైతులకు యూరియాను అవసరం కంటే ఎక్కువగా వినియోగిస్తున్నారు. 2024 సెప్టెంబర్ వరకు 681.75 టన్నుల యూరియా మండల రైతులు వాడినారు. ప్రస్తుత 2025 సీజన్‌లో ఇప్పటి వరకు మండలంకు 501.03 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశాం. ఇంకా రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడానికి ప్రయత్నిస్తున్నాం. రైతులు ఆందోళన చెందకుండా అవసరం ఉన్నంత వాడుకోవాలని తెలిపారు

## ఉధృతంగా అలుగు పారుతున్న చెర్వులు

**జిల్లా కేంద్రానికి నిలిచిపోన రాక పోకలు**




**నాగర్ కర్నూల్ : ఆగస్టు 14 ప్రజా జ్యోతి** గత రెండు మూడు రోజుల నుంచి కురుస్తున్న భారి వర్షాలకు నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని చర్వులు, కుంటలు ప్రమాద స్థాయిలో అలుగులు పారుతున్నాయి. నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని నాగనూల్ చెర్వు, జిల్లా కేంద్రంలోని కేసరి సముద్రం అలుగు పారుతుండటంతో రహదారులను మూసివేసి పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడంతో జిల్లా కేంద్రానికి రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పాలకుల, అధికారుల బ్రిడ్జిలు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహించడంతో ఈ పరిస్థితి నెలకొందని ప్రజలు విమర్శిస్తున్నారు.

## భారతీయ జనతా పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీగా జగ్గారి శ్రీధర్ రెడ్డి




**చిన్నంబావి మండలం ఆగస్టు 14 (ప్రజా జ్యోతి) గురువారం** నాగర్ కర్నూల్ జిల్లా బీజేపీ పార్టీ జనరల్ సెక్రటరీగా కొల్లాపూర్ నియోజకవర్గం చిన్నంబావి మండల పెద్దమారుర్ గ్రామానికి చెందిన సీనియర్ నేత జగ్గారి శ్రీధర్ రెడ్డి నియమితులయ్యారు. పార్టీ అధిష్టానం ఈ నియామకాన్ని సందర్భంగా జగ్గారి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, "నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీకి హృదయపూర్వక ధన్యవాదాలు. బీజేపీ సిద్ధాంతాలను పాటిస్తూ, ఎలాంటి విభేదాలు లేకుండా రాష్ట్ర, జిల్లా, మండలాల నాయకులతో కలిసికట్టుగా పని చేసి, పార్టీని బలోపేతం చేస్తాను" అన్నారు. తన నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర నాయకులు రామచంద్ర రావు, జిల్లా అధ్యక్షులు నరేందర్ రావు, కొల్లాపూర్ ఇన్‌ఛార్జి ఎల్లేని సుధాకర్ రావు, అలాగే రాష్ట్ర, జిల్లా, మండలాల నాయకులు, పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# వరద ప్రవాహంలో చిక్కుకున్న గొర్రెలు, కాపరులు.



సహాయక చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి.

గొర్రెలను, కాపరులను కాపాడిన రెస్క్యూ సిబ్బంది.





**అడ్డాకుల, ఆగస్టు 14 ప్రజాజ్యోతి )** బుధవారం కురిసిన వర్షానికి మూసాపేట మండలంలోని పోల్కంపల్లి పెద్దవాగు విస్తృతంగా ప్రవహించటంతో 9 మంది గొర్రెల కాపరులు, 972 గొర్రెలు వాగులో చిక్కుకున్నాయి. ఈ విషయం గురించి గొర్రెల కాపరులు స్థానికులకు సమాచారం చేరవేయడంతో, గ్రామస్తులు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే పోలీసు, రెవెన్యూ యంత్రాంగానికి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో, అధికార యంత్రాంగం గురువారం తెల్లవారుజామున రెవెన్యూ, పోలీస్, తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందంగా ఏర్పడి సహాయక చర్యలు మొదలుపెట్టి 9 మంది గొర్రెల కాపరులను, 972 గొర్రెలను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు. పోలీస్, రెవెన్యూ, డిజాస్టర్ మేనేజ్మెంట్ యంత్రాంగం, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి గొర్రెల కాపరులు ధన్యవాదాలు తెలియజేశారు.

# విజయవంతంగా ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంప్

౦- సిహెచ్ఓ నారాయణ



**దామరగిద్ద ఆగస్టు 14(ప్రజాజ్యోతి):** దామరగిద్ద మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం టీబీ ముక్తా భారత్ కార్యక్రమంలో భాగంగా ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ నారాయణ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపులో మొత్తము 171 మంది పేషంట్లకు స్క్రీనింగ్ లు 134 మందికి పేషంట్లకు ఎక్రే తీయడం జరిగిందన్నారు. పేషంట్లకు హెచ్బి హెచ్బిఎస్ ఏజీ ఆర్బిఎస్ హెచ్ఐవి బీపీ వీడిఆర్ఎల్ టెస్టులను చేయడం జరిగిందన్నారు. అందులో 21 మంది పేషెంట్లును పాజిటివ్ గా గుర్తించబడినట్లు సిహెచ్ఓ నారాయణ తెలిపారు. పేషంట్లకు మందులు అందజేసి వ్యాధుల పట్ల జాగ్రత్త ఉండాలని తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం టీబీ ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపు విజయవంతంగా అయినందుకు డాక్టర్లందరూ హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ ఐశ్వర్య కనిగిరి డాక్టర్ షీలా హరిచందన రెడ్డి డాక్టర్ సూర్య భరత్ సింహా రెడ్డి డాక్టర్ అమీర్ సోహెల్ పిహెచ్ సి సిబ్బంది పి నారాయణ సిహెచ్ఓ కిష్టమ్మ సూపర్వైజర్ శ్రీనివాసరెడ్డి ల్యాబ్ టెక్నీషియన్ స్టాఫ్ నర్స్ నర్మదా ఎల్లమ్మ టీబీ సిబ్బంది కృష్ణవేణి ఎస్టి ఎస్ శ్రీధర్ ఎస్టిఎల్ఎస్ దామరగిద్ద క్యాతన్ పల్లి వత్తుగుండ్ల సెంటర్ల ఆశ వర్కర్లు ప్రజలు పాల్గొన్నారు.


# పాలిటెక్నిక్ రైల్వే అండర్ బ్రిడ్జ్‌లో నిలిచిన నీటిని తక్షణం తొలగించాలి

కలెక్టర్ విజయేందిర బోయి



మహబూబ్ నగర్ ఆగస్టు 14 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాలిటెక్నిక్ కళాశాల వెళ్ళే రైల్వే అండర్ బ్రిడ్జ్‌లో నీటిమట్టం చేరడం, సైడ్ వాల్స్ కూలడం తో ప్రజల రాకపోకలు అంతరాయం కలిగింది. మున్సిపల్, రైల్వే శాఖ లు నీటిని తొలగించే చర్యలు చేపట్టాయి. గురువారం సంఘటన స్థలాన్ని స్వయంగా కలెక్టర్ సందర్శించారు. సంఘటన స్థలం లో మున్సిపల్, రైల్వే అధికారులతో మాట్లాడారు. నిలిచిన నీటిని మోటార్ల సహాయంతో తొలగించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. నీరు నిలిచిన ప్రాంతాలను దాటేందుకు ప్రయత్నించకూడదు. పిల్లలు, వృద్ధులు మరియు వాహనదారులు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి. అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత విభాగాల సహాయాన్ని పొందండి అని విజ్ఞప్తి చేశారు. జిల్లా యంత్రాంగం వరద ప్రభావిత ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మంత్రి సీతక్కకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 14:** ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అలంపూర్ లో జరిగే పటేల్ వివాహ కార్యక్రమానికి వెళ్తుండగా ఎర్రవల్లి చౌరస్తాలో సీతక్కకు ఘన స్వాగతం పలికిన ఎర్రవల్లి మండల మాజీ సర్పంచ్ జోగుల రవి, తదితర మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని స్వాగతం పలికారు.

## శ్రీచైతన్య పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు





**గద్వాల ఆగస్టు14(ప్రజా జ్యోతి ప్రతినిధి):**జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ చైతన్య విద్య సంస్థల ఏజిఎమ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, కృష్ణుడి గొప్పతనం తెలియజేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలతో, పాటలతో అలరించారు. బాలకృష్ణుని, గోపికలు వేషధారణలతో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.దీనిలో అకాడమిక్ కో-ఆర్డినేటర్ శివరాం రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయరత్నం, డీన్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన షాపును ప్రారంభించిన మాజీ మంత్రి వర్యులు



**పెబ్బేరు ఆగస్టు14 ( ప్రజా జ్యోతి)** పెబ్బేరు పట్టణంలో రాము ఏళ్లస్వామి బ్రదర్స్ నూతనంగా ఏర్పాటు చేసిన వీల్ అలైన్మెంట్ వాటర్ సర్వీసింగ్ సెంటర్ ను ప్రారంభించిన లిమాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే యువత స్వయం ఉపాధి ఎంచుకోవాలన్నారు మాజీ మంత్రి గారి వెంటపెబ్బేరు మండల అధ్యక్షుడు వనం రాములు యాదవ్, పట్టణం అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి, పెబ్బేరు మండల మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రె స్వామి, నాయకులు సత్యా రెడ్డి, వడ్డే ఈశ్వర్, రాజశేఖర్, శంకర్ నాయుడు, ఎద్దుల సాయినాథ్, విశ్వరూపం మధు, గుడిసె వేణు యాదవ్, వెంకటేష్, మూర్తి, లక్ష్మణ్, తరుణ్, మహేందర్, వినోద్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్.పి.





- సహాయక చర్యలపై సమీక్ష

**మహబూబ్ నగర్ ఆగస్టు 14 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లాలో బుధవారం రాత్రి కురిసిన వర్షం కారణంగా ప్రభావితమైన వరద ప్రభావిత ప్రాంతాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి. డి.జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ గురువారం పరిశీలించారు. భారీ వర్షం కారణంగా మినీ ట్యాంక్ బండ్ అలుగు పారి జడ్చర్ల పై ఓవర్ సర్వీస్ రోడ్డు పైకి వరద నీరు వచ్చిన ప్రాంతాన్ని, భూత్పూర్ మండలం శేరిపల్లి వద్ద నేషనల్ హైవే పై కోమటి కుంట చెరువు వర్షం నీటికి అలుగు పారి రోడ్డుపైకి ప్రవహించిన ప్రాంతాలను సందర్శించారు. అక్కడ అధికారులతో పరిస్థితిని సమీక్షించి వరద నీరు తొలగించి ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవే, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఎస్.పి. ఆదేశాలతో ఆయా శాఖల అధికారులు వరద నీరు తొలగించారు. తర్వాత జిల్లా కలెక్టర్ అమర్ రాజా కంపెనీ కి వెళ్ళే తెగిన రోడ్డును పరిశీలించారు. రోడ్డుకు తక్షణం మరమ్మత్తు చేపట్టి దారి క్లియర్ చేయాలని టి.జీ. ఐ ఐ సి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో టి.జీ. ఐ ఐ.సి అధికారులు తక్షణ మరమ్మతు చర్యలు చేపట్టారు. మూసాపేట్ మండలంలో పోల్కంపల్లి గ్రామంను కలెక్టర్ సందర్శించారు. పోల్కంపల్లి వాగులో చిక్కుకున్న గొర్రెల కాపరులు,గొర్రెలను రక్షించే సహాయ చర్యలు పర్యవేక్షించారు. వాగులో చిక్కుకున్న 10 మంది గొర్రెల కాపరులు, 800 గొర్రెలను సురక్షితంగా రక్షించిన రక్షణ బృందాలు కలెక్టర్, జిల్లా ఎస్పీ ప్రశంసలు మూసాపేట మండలం పోల్కంపల్లి గ్రామ పరిధిలోని కప్పెట వాగు మరియు పెద్దమ్మ వాగు మధ్యలో ఉన్న ఎత్తైన ప్రదేశం బుధవారం రాత్రి 9 మంది గొర్రెల కాపరులు తమ 800 గొర్రెలతో చిక్కుకుపోయారు. రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా వాగుల నీరు వేగంగా పెరిగి రహదారి పూర్తిగా మునిగిపోయింది. వారిని కాపాడటం కోసం ముగ్గురు వెళ్లడం జరిగింది. ఈ విషయం గమనించిన గ్రామస్థులు తక్షణమే మూసాపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ కి సమాచారం అందించగా, వెంటనే స్పందించిన ఎస్ఐ సంబంధిత ఫైర్ శాఖ అధికారులకు, ఎస్ డి అర్ ఎఫ్, రెవెన్యూ శాఖ సిబ్బంది, రెండు పడవల సహాయంతో రక్షణ చర్యలు చేపట్టారు. అత్యంత జాగ్రత్తగా, సమన్వయంతో నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా 9 మంది గొర్రెల కాపరులు మరియు 800 గొర్రెలను సురక్షితంగా రక్షించడం జరిగింది. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్.పి.డి జానకి లు ఈ రక్షణ చర్యల్లో పాల్గొన్న పోలీసు శాఖ, ఫైర్ శాఖ అధికారులు, ఎస్ డి అర్ ఎఫ్ బృందం, రెవెన్యూ శాఖ సిబ్బంది మరియు టీజీ ఎఫ్ డీ సిబ్బందిని హృదయపూర్వకంగా అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో సమయస్ఫూర్తి, సమన్వయం మరియు ధైర్యంతో పనిచేసి ప్రాణాలను కాపాడటం జిల్లాకు గర్వకారణమని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు.పాటించాలి కలెక్టర్ భారీ వర్షాల కారణంగా జిల్లాలో వాగులు, చెరువులు, కుంటలు నిండి అలుగు పారుతున్నాయి. ప్రజలు ఈ క్రింది జాగ్రత్తలు, సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. ??అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు రావద్దు. ??వాగులు, చెరువులు, కుంటల దగ్గర తిరగకూడదు. ??వరద ప్రవాహం ఉన్న ప్రాంతాలను దాటే ప్రయత్నం చేయరాదు, పశువుల కాపర్లు గొర్రెలు సురక్షిత ఎత్తైన ప్రాంతాలకు తరలించాలి. వాగులు, వంకల వద్దకు వెళ్ళి దాటించ వద్దు - పశువుల కోసం తగినంత మేత, నీటి ఏర్పాట్లు ముందుగానే చేసుకోండి ?? అత్యవసర పరిస్థితి వచ్చినా, తక్షణమే మీ స్థానిక పోలీస్ స్టేషన్ లేదా రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వండి. ??విద్యుత్ తీగలు తెగి పడితే వాటికి దగ్గర కావద్దు, వెంటనే పోలీస్/విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వండి. ??లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రదేశాలకు తరలించుకోవాలి. ??వర్షాల సమయంలో పిల్లలను బయట ఆడనివ్వరాదు. చేపల వేటకు వెళ్లేవారికి పాటించవలసిన జాగ్రత్తలు: ??భారీ వర్షాలు, గాలి వేగం ఉన్న సమయంలో నీటిలోకి వెళ్లకండి. ??వాగులు, నదులు ఉప్పొంగినప్పుడు పడవలతో ప్రయాణం చేయకండి. భద్రతా జాకెట్లు (లైఫ్ జాకెట్లు) ఉపయోగించండి. . రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలి : ??పంట పొలాలకు వెళ్లే ముందు వర్షం తీవ్రత, నీటి ప్రవాహం పరిస్థితిని పరిశీలించండి. పంటలు, ఎరువులు, విత్తనాలు మరియు వ్యవసాయ పరికరాలను ఎత్తైన ప్రదేశాలకు మార్చండి. వరదల వల్ల నష్టాలను నివారించేందుకు డ్రైనేజీ మార్గాలను పరిశీలించండి. అత్యవసర సంప్రదింపు నంబర్లు: పోలీసు సహాయం: 100 అగ్నిమాపక శాఖ: 101 అంబులెన్స్: 108

# గొర్రెలు గొర్రెల కాపరులను కాపాడిన


అడిషనల్ కలెక్టర్ రెస్క్యూ టీం

**మహబూబ్ నగర్ ఆగస్టు 14 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** గొర్రెలు గొర్రెల కాపరులను అడిషనల్ కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, రెస్క్యూ టీం సహాయంతో కాపాడారు. గత మూడు రోజుల వరకు నుంచి కురుస్తున్న వర్షాల కారణముగా పెద్దమ్మ వాగు మరియు కప్పెట వాగు నీటి ప్రవాహం పెరగడం వలన గురువారం ఉదయం పోల్కంపల్లి గ్రామము సంబంధించిన గొర్ల కాపర్లు పది మంది మరియు 800 గొర్రెలు నీటి మధ్యలో చిక్కుకోవడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఉదయం 8 గంటల నుంచి పోల్కంపల్లి గ్రామానికి వెళ్ళి సంగటన జరిగిన ప్రదేశం వెళ్ళి జిల్లా ఫైర్ అధికారి కిషోర్, మూసాపేట తహసీల్దార్ రాజు మరియు సీ ఐ ఎస్ఐ పోలీస్ తో కలిసి గ్రామ యువకుల సహకారముతో 10 మంది గొర్రెల కాపారులను 800 గొర్రెలను



ఎలాంటి ప్రమాదం లేకుండా సూరక్షితముగా కాపాడటం జరిగింది. మహబూబ్ నగర్ నుంచి రెండు బోట్ లను తెప్పించడం జరిగింది. తెలంగాణ ఫైర్ డిపార్ట్మెంట్ నుంచి 10 మంది సిబ్బంది ఇందులో పాల్గొన్నారు.

## ఉధృతంగా పారుతున్న బండర్ పల్లి వాగు..



**దేవరకద్ర ఆగస్టు 14 ప్రజా జ్యోతి** నియోజవర్గ పరిధిలో చిన్న చింతకుంట మండల పరిధిలోని బండర్ పల్లి వాగు గురువారం ఉధృతంగా నీరు ప్రవహిస్తున్నది. గత రెండు మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు దానికి తోడుగా కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద రెండు గేట్లు ఓపెన్ చేయడంతో ఆ నీరు బండర్ పల్లివాగు నుంచి నీరు ఉధృతంగా పరుగులు పెడుతున్నది. బండర్ పల్లి వాగు వద్ద నీటిని చూసేందుకు సందర్శకులు రోడ్డుపై నిలబడి చూస్తున్నారు.అక్కడ ఎవరు కూడా సెల్ఫీ ఫోటోలు దిగరాదని అధికారులు హెచ్చరిస్తున్నారు. భారీ వర్షాలకు చెరువులు కుంటలు వాగులు, కళకళలాడుతున్నాయి.

## జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్ సిక్తా పట్నాయక్



**ధన్వాడ ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)** నారాయణపేట్ జిల్లా ధన్వాడ మండల పరిధిలోని ధన్వాడ కంసానిపల్లి నుండి ఎంనోనిపల్లి పాత పల్లి వాగు లను ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు ప్రజలు ఎలాంటి భయాలకు గురికాకుండా ధైర్యంగా ఉండాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆగస్టు 17 వరకు ఎక్కువగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసరం అనుకుంటేనే బయటకు రావాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా వర్షాల వల్ల భారీగా ఉప్పొంగుతున్న వాగును అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ రాంచందర్ ఎంపీడీవో తహసిల్దార్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నిండుకుండ లా తలపిస్తున్న గండీడ్ కేజీబీవీ

పాఠశాల మైదానం



**మహబూబ్ నగర్ బ్యూరో ( ప్రజా జ్యోతి) ఆగస్టు 14:** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలలో గత కొన్ని రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు కేజీబీవీ పాఠశాల మైదానంలో నిండుకుండలా తలపిస్తుంది అధికారులందరూ భారీ వర్షాలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పుంటే అక్కడ పనిచేసే అధికారుల పనితీరు మాత్రం ఈ రకంగా కొనసాగుతుంది గండీడ్ కేజీబీవీ పాఠశాలలో సుమారుగా 160 మంది విద్యార్థులు ఉన్నారు. కాని పాఠశాల తగు జాగ్రత్తలు పాటించాలని అంటుంటే ఆ పాఠశాల పరిస్థితి ఈ రకంగా ఉంది. నీటి నిల్వ ఉన్నచోట దోమలు స్వైర విహారం వాటి స్థావరాలను ఏర్పాటు చేసుకొని విద్యార్థులకు కుట్టడంతో మలేరియా టైఫాయిడ్ డెంగు చికెన్ గునే లాంటి రకరకాల రోగాల బారిన పడే అవకాశం ఉందని వారు తెలిపారు. ఈ నీటి నిల్వ లేకుండా ఉన్నత అధికారులు తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

??పేదలకు రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

?? ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

?? 16 నెలల్లో మూడు కొత్త ఇంజనీరింగ్ కళాశాలలు



**మహబూబ్ నగర్ ఆగస్టు 14 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** పేదల సంక్షేమమే ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ రూరల్ మండలం లోని మాచన్ పల్లి గ్రామంలోని ఎఎంఆర్ గార్డెన్ హాల్ లో కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై 445 మంది లబ్దిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, గత పది సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డుల కోసం పేద ప్రజలు ఎదురు చూస్తున్నారని ఆయన చెప్పారు. ఈ రోజు పేద ప్రజల ఆకాంక్ష నెరవేరిందన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలు తమకు రేషన్ కార్డులు లేవని , ఇండ్లు లేవని అడిగారని ఆరోజు మాట ఇచ్చామని, ఇచ్చిన మాట ప్రకారం ఇల్లు లేని నిరుపేదలకు మహబూబ్ నగర్ మండలంలో 776 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటికే 442 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం ప్రారంభం కావడం జరిగిందని, 3 కోట్ల రూపాయలు కూడా ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల ఖాతాలో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. దేశంలోనే రేషన్ షాపుల్లో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం ఒక్కటే అని ఆయన స్పష్టం చేశారు. ఆర్థికంగా పేద ప్రజలను బలోపేతం చేయడానికి ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ఆయన తెలిపారు. 16 నెలల కంటే ముందు ఒక్క ఇంజనీరింగ్ కళాశాల కూడా మన మహబూబ్ నగర్ లో లేదని , ఇప్పుడు మూడు కొత్త ఇంజనీరింగ్ కళాశాలలు మన మహబూబ్ నగర్ నియోజకవర్గానికి వచ్చాయని ఆయన చెప్పారు. ఎమ్మెల్యే తన సొంత నిధులతో వంద మంది పేద విద్యార్థులకు ఉచితంగా ఇంజనీరింగ్ విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇంజనీరింగ్ విద్యను చదవాలనే కోరిక ఉండి చదువుకోవడానికి స్థోమత లేని నిరుపేద కుటుంబానికి చెందిన పిల్లలకు ఈ అవకాశం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వచ్చే 3 రోజులు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

మండల అధికారులతో ఆయా మండలాల వారీగా వర్షాల వలన తలెత్తిన పరిస్థితులు,సహాయక చర్యలపై వెబెక్స్ సమావేశం నిర్వహించి సమీక్షించిన కలెక్టర్

ఎటువంటి ఆస్తి, ప్రాణ, పశు నష్టం జరుగుకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




మహబూబ్ నగర్ ఆగస్టు 14 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు వచ్చే 2, 3 రోజుల పాటు అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. గత రెండు రోజులుగా వస్తున్న వర్షాల కారణంగా తలెత్తిన పరిస్థితులను గురువారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ కార్యాలయం నుండి మండల ప్రత్యేక అధికారులు, ఇరిగేషన్ శాఖ ఈ.ఈ.లు, మున్సిపల్ కమిషనర్లు, మండల తహసీల్దారులు, ఎం.పి.డి.ఓలు ఎం.పి.ఓలు,ఏం.ఈ.ఓ లతో వెబెక్స్ సమావేశం నిర్వహించి సమీక్షించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం రాత్రి జిల్లాలో భారీ వర్షం కురిసినట్లు తెలిపారు. వర్షాలు నేపథ్యంలో జిల్లా అధికారులు మండల అధికారులు క్షేత్రస్థాయి సిబ్బంది అందరూ తమ తమ కార్య స్థానాల్లో అందుబాటులో ఉండాలని ఎటువంటి సెలవులు మంజూరు చేయబడవని, ఎటువంటి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ మండల వారిగా మండలాల్లో వర్షాల కారణంగా తలచిన పరిస్థితులు అధికారులు తీసుకున్నాం సహాయక చర్యలు సమీక్షించి సూచనలు చేశారు. భారీ వర్షాల కారణంగా రహదారులు దెబ్బతింటే వెంటనే మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువులు,వాగులు నిండి అలుగు పారి రోడ్లపైకి, ప్రవహించే అవకాశం ఉందని, అధికారులు ట్రాపిక్ అంతరాయం లేకుండా వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. పూర్తిగా నిండిన చెరువులు గండి పడే ప్రమాధం ఉందని ఇసుక బ్యాగులు, సామాగ్రి తో సిద్ధంగా ఉండాలని అన్నారు. చెరువులు, ప్రాజెక్ట్ లు నీటి మట్టం ఇరిగేషన్ అధికారులు పరిశీలించి క్షేత్ర స్థాయిలో ఇరిగేషన్ అధికారులు అందుబాటు లో ఉండాలని అన్నారు. అలాగే కాజ్ వేల వైపు ట్రాఫిక్ వెళ్లకుండా బారికేడింగ్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువులు, కుంటలు, నీటి ప్రవాహం ఉన్న చోట పశువుల కాపరులు వెళ్లకుండా టామ్ టామ్ ద్వార చాటింపు చేయాలని కలెక్టర్ సూచించారు. జాలర్లు చేపల వేటకు వెళ్లకుండా అవగాహన కలిగించాలని ఆదేశించారు. వరద కారణంగా లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సహాయక శిబిరాలకు తరలించాలని ఆదేశించారు. సహాయక శిబిరాలకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. వర్షం, స్థానిక పరిస్థితులను అనుసరించి పాఠశాలలు, అంగన్ వాడి లకు ఎం.ఈ.ఓ.లు, అంగన్ వాడి సూపర్ వైజర్ లు స్థానికంగా సెలవు ప్రకటించాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాల కారణంగా డెంగ్యూ, అతిసార కేసులు నమోదు అవుతున్నట్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది తగిన వైద్య చికిత్స అందించాలని అన్నారు. మున్సిపాలిటీ లు, గ్రామాల్లో డెంగ్యూ ప్రబల కుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని, అంటే లార్వా ఆపరేషన్, నీరు నిల్వ ఉండకుండా చూడాలని, మున్సిపల్, పంచాయతీ శాఖ అధికారులను ఆదేశించారు. క్లౌడ్ బర్స్టింగ్ జరిగే పరిస్థితి ఎదుర్కొనే విధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. రహదారి తెగి పోయి, రాక పోకలు అంతరాయం ఉండే గ్రామాల్లో గర్భిణీ స్త్రీలు ఉంటే వారికి వైద్య సేవలు ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ నరసింహారెడ్డి, జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాల్లి

:డీఎస్పీ నల్లపు లింగయ్య



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు14** :నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూరు మండలంలోని బూనీడు వాగు,దుప్పటి గట్టు,కొత్తపల్లి వాగు పరిసరాల్లో వరద పరిస్థితులను డిఎస్పి నల్లపు లింగయ్య, మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ... వాగులు, కుంటలు నిండి పొంగిపొర్లుతున్నందున మరియు రోడ్ల పై నీటి ప్రవాహం కొనసాగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ప్రజలు వాగులు, చెరువులు, నదుల దగ్గరికి వెళ్లకుండా, పిల్లలను నీటి ప్రాంతాల వద్ద ఆడనీయకుండా, సెల్ఫీ ఫోటోలు తీసుకోవడానికి,ఈత కొట్టడానికి వెళ్లరాదని తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు.అక్కడ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని డీఎస్పీ తెలిపారు.ఎవరైనా వరద నీటిలో చిక్కుకున్నా,ప్రమాదకర పరిస్థితులు గమనించినా వెంటనే డయల్ 100 నంబర్ లేదా 24ॆ7 పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712670399 కు సమాచారం ఇవ్వాలని సూచించారు.వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో అనవసరంగా వాహనాలు,పాదచారులు వెళ్లకుండా,అధికారుల సూచనలు పాటించాలని డీఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కూలిన మట్టిమిద్దె

## తప్పిన పెను ప్రమాదం..,

శ్రీశైలం ప్రాజెక్టులో ఇల్లు భూములు ముంపుకు గురైన తర్వాత పునరావాసం పొందిన కుటుంబాలు నివాసం.ఏర్పరుచుకున్న. అప్పట్లో నిర్మించుకున్న మట్టి మిద్దెల్లోనే ఇవాల్టి వరకు జీవనం కొనసాగిస్తున్నారు



**చిన్నంబావి మండలం. ఆగస్టు 14 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద మారూర్ గ్రామంలో గత వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా దుర్ఘటనకు. గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన. కటిక, ఈశ్వర్ భాయి-వెంకటరమణ కుమారుడు ఇద్దరు కూతుర్లు కుటుంబ సభ్యులు నివాసంగా ఉన్నరు గత 40 ఏళ్లుగా మట్టిమిద్దెలోనే నివసిస్తున్నారు. పాత మట్టిమిద్దె, గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగ ట్రావులు కృంగిపోయాయి. ప్రమాదం సంభవిస్తుందనే భయంతో కుటుంబ సభ్యులు ఆశ్రయముచేరారు. అయితే, ఈరోజు ఉదయం ఆ ఇల్లు పూర్తిగా పైకప్పు కూలిపోయింది. ఈ ఘటనలో సుమారు విలువైన కూరుకుపోయాయి. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణ నష్టం. జరగలేదని స్థానికులు తెలిపారు ఈ ఘటనపై గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తూ, నిరుపేద కుటుంబ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇల్లు' మంజూరు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి నివేదికను పై అధికారులకు పంపినట్లు సమాచారం.

# వచ్చే 24 గంటలు మరింత అప్రమత్తంగా ఉండాలి

- వరద సహాయక చర్యలకు జిల్లాకు రూ. కోటి మంజూరు
- ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక సీనియర్ అధికారులు
- సెలవుల్లో ఉన్న అధికారుల, సిబ్బంది వెనక్కు
- భారీ వర్షాలు, సహాయక చర్యలపై కలెక్టర్లు, ఎస్పీలతో

రెవెన్యూ, విపత్తుల నిర్వహణాశాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్



**మహబూబ్ నగర్ ఆగస్టు 14 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** రాష్ట్ర వ్యాప్తంగా మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ. గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ కె .రామకృష్ణా రావుతో కలసి గురువారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గడచిన 24 గంటల్లో 10 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాబోయే 24 గంటల్లో రెడ్ అలెర్ట్‌గా ఉన్నమెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్లను అప్రమత్తం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవలసిన సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయిలు విడుదల చేశామని అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేయడానికి సిద్దంగా ఉన్నామని తెలిపారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యంగా హైదరాబాద్ నగరంతో పాటు జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ విజయేందిర బోయిమాట్లాడుతూ హెడ్ క్వార్టర్ అధికారులు, క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న ఉద్యోగులు తమ తమ కేంద్ర స్థానాల్లో ఉండి పని చేయాలని ఆదేశించారు. నీటిపారుదల శాఖ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. వ్యవసాయ అధికారులు యూరియా అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ వాగుల దగ్గర భారికేడ్లు ఏర్పాటు చేశామని అన్నారు. ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా తగు చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలోస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జడ్.పి. సి.ఈ.ఓ. వెంకటరెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో చెరువు అలుగు పారుతున్నాయి

నేషనల్ హైవే 44 పై వరద నీరు చేరి ట్రాఫిక్ ఏర్పడుతుంది ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలి

హుటాహుటిన సంఘటన స్థలానికి చేసుకున్న జోన్-జోగులాంబ డీఐజీ ఎల్.ఎస్.చౌహన్

జిల్లా ఎస్పీ డి.జానకి



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 14:** జిల్లావ్యాప్తంగా 13.08.2025 రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం శేర్పల్లి గ్రామ పరిధిలోని కోమటికుంట చెరువు అలుగు పారడంతో వరద నీరు శ్రీకృష్ణ ఉడిపి హొటల్ సమీపంలో నేషనల్ హైవే 44 మీదుగా ప్రవహించింది. ఈ కారణంగా కొంతసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడిందని సమాచారం తెలుసుకున్న వెంటనే సంఘటన స్థలానికి జోన్ జోగులాంబ డీఐజీ ఎల్.ఎస్. చౌహన్. జిల్లా ఎస్పీ డి. జానకి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. అనంతరం డీఐజీ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు చెరువులు కుంటలు నిండిపోతోన్నాయి. అలుగు వల్ల ట్రాఫిక్ అంతరాయం జరగకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా నేషనల్ హైవే వంటి రద్దీ మార్గాలపై నిరంతర నిఘా ఉంచి అవసరమైన చర్యలు తీసుకోవాలి ఆయన తెలిపారు.అలాగే వరదలలో మనుషులు లేదా పశువులు చిక్కుకున్న సందర్భంలో వెంటనే డయల్ 100 కి గానీ లేదా పోలీస్ లకు సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. జానకి స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్.మహబూబ్‌నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్ భూత్పూర్ ఎస్ఐ చంద్రశేఖర్. నేషనల్ హైవే అథారిటీ అధికారులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.రి

## స్పోర్ట్స్ సిబ్బందితో ఇంటరాక్ట్ అయిన కలెక్టర్



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 14:** జోగులాంబ గద్వాల జిల్లా లో ఎడతెరపు లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అనుకోని సంఘటనలు జరిగినప్పుడు తక్షణమే స్పందించుటకు ఉమ్మడి మహబూబ్నగర్ డిస్ట్రిక్ట్ లో ఉన్న స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సిబ్బందితో ఇంటరాక్ట్ అయిన గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ జిల్లా ఎస్పీ, శ్రీనివాసరావు పదవ బెటాలియన్ కమాండెంట్ ఎం. జయరాజు.తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**శ్రీరంగాపురం ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)** కంబాలపురం గ్రామానికి చెందిన మేకల వెంకటస్వామి కుమారుడి వివాహానికి గురువారం వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులతోమాట్లా డారువివాహ బంధం నూరేళ్ల పంటగా ఉంటుందని హిందూ సాంప్రదాయాల్లో వివాహానికి ఎంతో ప్రత్యేకత ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, శ్రీరంగాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ సెంటర్ కు బాత్రూం డోర్లు ఏర్పాటు చేయించిన దాత. బిజెపి రాష్ట్ర నాయకులు,

బిజెపి రాష్ట్ర నాయకులు కురవ చిన్న మల్లయ్య



**చిన్నంబావి మండలం ఆగస్టు 14 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండలం. వెల్లటూరు గ్రామంలోని అంగన్వాడి కేంద్రం నెంబర్ 2 లో నాలుగేళ్ల క్రితం నిర్మించిన బాత్రూంలకు ఇప్పటివరకు డోర్లు లేకపోవడంతో సిబ్బంది, పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. ఈ విషయాన్ని అంగన్వాడి టీచర్లు, పిల్లల తల్లిదండ్రులు బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న. మల్లయ్య దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన, అవసరమైన డోర్లను ఏర్పాటు. చేయించారు. సమస్యను ఆలస్యం చేయకుండా పరిష్కరించినందుకు కురువ చిన్న మల్లయ్య కు గ్రామస్థులు, అంగన్వాడి సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.